
3. 1857 నాటి స్వాతంత్ర్య సమరం తరువాత భారతదేశ వ్యవహారాలను ఎవరికి ఒప్పించబడింది?

జ. భారతదేశ వ్యవహారాల కార్యదర్శికి.

4. దత్తు పిల్లలకు హక్కులేదు అను నీతిని ఎవరు అమల్లోకి తెచ్చారు?

జ. డల్ హౌసి.

5. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఝాన్సిరాణి గెలిచిన ప్రదేశం ఏది?

జ. గ్వాలియర్.

## III. కింది ప్రశ్నలకు నాలుగు వాక్యాలలో జవాబులివ్వండి.

1. దత్తు పిల్లలకు హక్కులేదు అను నియమం వలన అయిన పరిణామాలేవి?

జ.
- చాలా దేశీయ సంస్థానాలు తమ ఉనికిని పోగొట్టుకున్నాయి.
- సతార, ఝాన్సి, జైపూర్ మరియు ఉదయపూర్ ఆంగ్లేయులకు వశమయ్యాయి.
- ఝాన్సి రాణి లక్ష్మీబాయి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసింది.
- 1857 నాటి ప్రథమ స్వాతంత్ర్య పోరాటానికి నాంది అయింది.

2. 1857 నాటి స్వాతంత్ర్య పోరాటానికి ఆర్థిక మార్పులు కారణమయ్యాయి ఈ వ్యాఖ్యానాన్ని నిర్వచించండి?

జ.
- ఇంగ్లాండులోని పారిశ్రామిక విప్లవం వలన దేశీయ పరిశ్రములు పతనం చెందాయి.
- హస్తకళల కార్మికులు మరియు చేనేత కార్మికులు వృత్తులు పోగొట్టుకున్నారు.
- భారతీయ సరకులకు ఆంగ్లేయులు వృథా పన్నులు పెంచిన కారణంగా వ్యాపారులు వృత్తులు పోగొట్టు కున్నారు.
- జమీన్దారి పద్ధతి వలన రైతులు నిరంతరంగా శోషణకులోనై భూమిని పోగొట్టుకున్నారు.
- ఇనాం కమిషన్‌వలన తాల్లూకుదారులు భూమిని పోగొట్టుకున్నారు.

3. 1857 నాటి స్వాతంత్ర్య పోరాటంలో సైనికుల ధార్మిక మనోభావనలను ప్రేరేపించిన అంశాలేవి?

జ.
- సైనికులకు క్రొత్తగా వితరణ చేసిన తుపాకీలకు (రాయల్ ఎన్ ఫీల్డ్) ఆవులు మరియు పందుల క్రొవ్వును పూసినారనే వదంతి.
- భారతీయ సైనికులను సాగరోత్తర సేవకు ఒత్తిడి చేయడం.

## చరిత్ర కార్డ్-3

# భారత దేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం

## అధ్యాయం - 6

**I. కింది వాటిలో సరైన జవాబును ఎన్నుకొని రాయండి :**

1. ఆంగ్లేయుల వలన పదవీచ్యుతి చెందిన రాజులు.
   ఎ) మొఘల్ చక్రవర్తి మరియు ఔద్ నవాబు
   బి) హైదరాబాద్ మరియు ఔద్ నవాబులు
   సి) మొఘల్ చక్రవర్తి మరియు హైదరాబాద్ నవాబు
   డి) ఔద్ నవాబు మరియు షా ఆలం

జ. ఎ) మొఘల్ చక్రవర్తి మరియు ఔద్ నవాబు

2. భారతదేశ వ్యాపారులు నిరుద్యోగులు కావడానికి ఒక కారణం.
   ఎ) 1857 నాటి స్వాతంత్ర్య పోరాటం.
   బి) ఉత్పాదనలో పెరుగుదల.
   సి) ఆంగ్లేయులు వృధాగా పన్నులు పెంచడం.
   డి) కుటీర పరిశ్రమలు పతనం చెందడం.

జ. సి) ఆంగ్లేయులు వృధాగా పన్నులు పెంచడం.

3. బ్రిటిష్ ప్రభుత్వ మరియు రైతుల మధ్యగల మధ్యవర్తి.
   ఎ) గవర్నర్ జనరల్ బి) సైనికులు
   సి) వైశ్రాయ్ డి) జమీన్దార్

జ. డి) జమీన్దార్

4. ఝాన్సీలో తిరుగుబాటుకు నాయకత్వం వహించిన వారు.
   ఎ) నానాసాహెబ్ బి) లక్ష్మీబాయి
   సి) తాంత్యాటోపే డి) రెండవ బహద్దూర్ షా

జ. బి) లక్ష్మీబాయి

**II. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబివ్వండి.**

1. మంగల పాండేను జైలు పాలు చేయడానికి కారణమేమి?

జ. ఇతడు బ్యారక్‌పూర్‌లో సైన్యాధికారిని చంపిన కారణంగా.

2. భారతీయ స్వాతంత్ర్య పోరాటగారులు (సిపాయిలు) ప్రజల విశ్వాసం పోగొట్టు కోవడానికి కారణమేమి?

జ. సిపాయిలు చేసిన దోపిడీలు మరియు లూటీలు లాంటి తీవ్రమైన తప్పులవలన.

3. 1857 నాటి స్వాతంత్ర్య పోరాటం తరువాత భారతదేశ వ్యవహారాలను ఎవరికి వహించబడింది?

జ. బ్రిటిష్ పార్లమెంటులోని భారతదేశ వ్యవహారాల కార్యదర్శికి.

4. బ్రిటిన్ రాణి ఏ సంవత్సరంలో ప్రతిపాదన విడుదల చేసింది?

జ. 1858.

**III. కింది ప్రశ్నలకు నాలుగు /ఆరు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. 1857 నాటి ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి అంకురార్పణ ఘటనలను వివరించండి?

జ.
- మీరట్ ఆంగ్లేయుల బలమైన సైన్యస్థావరంగా ఉండేది.
- భారతీయ సైనికులు తమకు వితరణచేసిన రాయల్ ఎన్‌ఫీల్డ్ ఉపయోగించడానికి నిరాకరించారు.
- నిరాకరించిన సిపాయిలను బంధించడమైంది.
- దీనివలన బాధపడ్డ సైనికులు కారాగారంలోగల భారతీయ సిపాయిలను విడుదల చేశారు.

2. 1857 నాటి బ్రిటిష్‌రాణి ప్రకటనలోని అంశాలేవి?

జ.
- ప్రాంతీయ విస్తరణా అపేక్షను వదిలేయడం.
- భారతీయులకు సుభద్ర ప్రభుత్వాన్నివ్వడం.
- చట్టం ముందు అందరికీ సమాన హోదా కల్పించడం.
- ధార్మిక సహింపుతోపాటు ధార్మిక విషయాలలో కలుగజేసుకోకపోవడం.

చరిత్ర కార్డ్–1

# భారత దేశంలో బ్రిటిష్ పరిపాలనా పరిణామాలు

## అధ్యాయం – 7

**I. కింది వాటిలో సరైన జవాబును ఎన్నుకొని రాయండి :**

1. మహల్ అనగా–

ఎ) జిల్లా     బి) తాలూకా

సి) గ్రామం     డి) ఇల్లు

జ. బి) తాలూకా

2. భారతదేశంలో ఆంగ్లవిద్యను అమలు చేసినవారు.

ఎ) లార్డ్‌మెకాలె     బి) లార్డ్ కర్జన్.

సి) లార్డ్ విలియం బెంటింక్.     డి) లార్డ్ కార్న్ వాలీస్

జ. సి) లార్డ్ విలియం బెంటింక్.

3. భారతదేశంలో మొదటి రైలు సంచారం ఈ రెండు నగరాల మధ్య ప్రారంభమయింది.

ఎ) ముంబై మరియు థాణా     బి) కోల్కత్తా మరియు రాణిగంజ్

సి) బెంగళూరు–చెన్నై     డి) సూరత్–అహ్మదాబాద్

జ. ఎ) ముంబై మరియు థాణా

**II. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబివ్వండి.**

1. కన్నడ మొదటి పత్రిక ఏది?

జ. మంగళూరు సమాచార.

2. కన్నడ మొదటి పత్రిక మంగళూరు సమాచార పత్రికను ఎవరు ప్రారంభించారు?

జ. మోగ్లింగ్ మిషనరి.

3. భారతీయ భాషా పత్రికలు ఏ సంవత్సరంలో ప్రారంభమైనాయి?

జ. క్రీ.శ. 1818

4. చాల్స్‌వుడ్ కమిషన్ ఇచ్చిన సలహా ఏమి?

జ. సర్వజన విద్యాశాఖను స్థాపించి, ప్రాథమిక విద్యకు ప్రాధాన్యతనివ్వడం.

చరిత్ర కార్డ్–2

# భారత దేశంలో బ్రిటిష్ పరిపాలనా పరిణామాలు

## అధ్యాయం – 7

**I. కింది వాటిలో సరైన జవాబును ఎన్నుకొని రాయండి :**

1. బెంగాల్‌లో జరిగిన నీలిరైతుల పోరాటంలో ఈ పత్రిక మహత్తరమైన పాత్ర వహించింది.
ఎ) అమృత్ బజార్ బి) ది ట్రిబ్యునల్
సి) హిందూ పేట్రియాట్ డి) ది బెంగాలి
జ. సి) హిందూ పేట్రియాట్

2. 18వ శతాబ్దంలో ఉత్పాదనా కేంద్రమైన భారతదేశం కేవలం ముడిపదార్థాలను ఎగుమతి చేయు స్థితికి చేరింది ఎందు కనగా.
ఎ) దేశీయ ఉత్పత్తుల నాణ్యత తగ్గుదల
బి) ఇంగ్లాండులో జరిగిన పారిశ్రామిక విప్లవం.
సి) ముడి పదార్థాల ఉత్పాదనలో జరిగిన పెరుగుదల.
డి) ఐరోపా మార్కెట్‌లో అయిన అసమతోలనం.
జ. బి) ఇంగ్లాండులో జరిగిన పారిశ్రామిక విప్లవం.

3. లార్డ్ కార్న్ వాలీస్ జమీన్దారి పద్ధతిని ఇక్కడ అమల్లోకి తెచ్చాడు.
ఎ) కొడగు బి) మద్రాస్
సి) ముంబై డి) బెంగాల్
జ. డి) బెంగాల్

**II. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబివ్వండి.**

1. భారతదేశంలో ఆంగ్లేయులు రోడ్డు మరియు రైలు వ్యవస్థ ఎందుకు కల్పించారు?
జ. భారతదేశ మూల – మూలలకు త్వరగా చేరడం,
ముడిపదార్థాలు – సిద్ధ వస్తువుల రవాణా మరియు సైన్యం సంచరించడానికి.

**III. కింది ప్రశ్నలకు రెండు–మూడు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. పారిశ్రామిక విప్లవం వలన భారతదేశంలో జరిగిన మార్పులేవి?
జ.
- ఉత్పాదనా కేంద్రమైన భారతదేశం కేవలం ముడి పదార్థాలను ఎగుమతి చేయు స్థితికి చేరింది.
- ఆంగ్లేయులు సిద్ధవస్తువులను భారతదేశానికి తెచ్చి తక్కువ వెలకు అమ్మడం ప్రారంభించారు.
- ఇంగ్లాండు సరుకులతో భారతీయ సరుకులు పోటీ పడలేక ఓడిపోయాయి.
- పరిశ్రమలు తీవ్రమైన నష్టం అనుభవించి, కార్మికులు నిరుద్యోగులయ్యారు.

చరిత్ర కార్డ్–3

# భారత దేశంలో బ్రిటిష్ పరిపాలనా పరిణామాలు

## అధ్యాయం – 7

**I. కింది వాటిలో సరైన జవాబును ఎన్నుకొని రాయండి :**

1. 'అ' పట్టికలో పత్రికల పేర్లు 'ఆ' పట్టికలో వాటి సంపాదకుల పేర్లు ఇవ్వబడినవి. వీటికి సరిపోవు జవాబు గుంపును ఎన్నుకొని రాయండి.

| 'అ' పట్టిక | 'ఆ' పట్టిక |
|---|---|
| 1) సంవాద కేముది | క) సురేంద్రనాథ బెనర్జి |
| 2) కల్కత్తా జనరల్ | ఖ) ఈశ్వర చంద్ర విద్యాసాగర్ |
| 3) సోమె ప్రకాశ | గ) రామ్ మోహన్ రాయ్ |
| 4) ది బెంగాలి | ఘ) బక్కింగ్ హ్యామ్ |

**జవాబు గుంపు**

A) 1–గ, 2–ఖ, 3–ఘ, 4–క

B) 1–గ, 2–ఘ, 3–ఖ, 4–క

C) 1–క, 2–గ, 3–ఘ, 4–ఖ

D) 1–ఘ, 2–ఖ, 3–క, 4–గ

జవాబు : B) 1–గ, 2–ఘ, 3–ఖ, 4–క

2. ఆంగ్లేయులు భారతదేశంలో ఏకరూప పరిపాలనా వ్యవస్థను అమల్లోకి తేవడానికి ఈ కింది ఏ వ్యాఖ్యానం సహాయం కాలేదు.

ఎ) ఆంగ్లేయులు కొట్టి పాలించు పద్ధతిని అనుసరించారు.

బి) లార్డ్ డల్‌హౌసి దత్తు పిల్లలకు హక్కులేదు అను పద్ధతి అమల్లోకి తెచ్చాడు.

సి) లార్డ్ వెల్లెస్లి సైన్య సహకార పద్ధతి అమల్లోకి తెచ్చాడు.

డి) ఆంగ్లేయులు వివిధ రకాల శిస్తు (కందాయం) పద్ధతిని అమల్లోకి తెచ్చారు.

జ. డి) ఆంగ్లేయులు వివిధ రకాల శిస్తు (కందాయం) పద్ధతిని అమల్లోకి తెచ్చారు.

**II. కింది ప్రశ్నలకు ఐదారు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. ఆంగ్లేయులు విద్యా క్షేత్రంలో చేపట్టిన సంస్కరణలేవి?

జ.
- విలియం బెంటింక్ మెకాలె నివేదిత ప్రకారం ఆంగ్లవిద్యకు పునాది వేశాడు.
- ఈస్ట్ ఇండియా కంపెని బెంగాల్‌లోని హిందూ కళాశాలలో పాశ్చిమాత్య సాహిత్యం, మానవ శాస్త్రం మరియు విజ్ఞానం బోధించడం ప్రారంభించింది.
- కల్కత్తా, మద్రాస్ మరియు ముంబైలలో విశ్వవిద్యాలయాలను స్థాపించారు.
- రూర్కెలో విద్యాశాఖను ప్రారంభించారు.
- ప్రాథమిక విద్యకు ప్రాధాన్యతనిచ్చారు.

చరిత్ర కార్డ్-1

# స్వాతంత్ర్యోద్యమం

## అధ్యాయం - 8

**I. కింది వాటిలో సరైన జవాబును ఎన్నుకొని రాయండి :**

1. భారతదేశంలో భారతీయ జాతీయ కాంగ్రెస్ స్థాపించబడిన సంవత్సరం.
   ఎ) క్రీ.శ.1884   బి) క్రీ.శ.1885
   సి) క్రీ.శ.1886   డి) క్రీ.శ.1883

జ. బి) క్రీ.శ.1885

2. భారతీయ జాతీయ కాంగ్రెస్ స్థాపకులు.
   ఎ) జవహర్ లాల్ నెహ్రూ   బి) W.C. బెనర్జి
   సి) A.O. హ్యూం   డి) జిన్నా

జ. సి) A.O. హ్యూం

3. వీరు సంపద కారిపోవు సిద్ధాంతపు ప్రతిపాదకులు.
   ఎ) బాలగంగాధర తిలక్   బి) మహదేవ గోవింద రాణడె
   సి) గోపాల కృష్ణ గోఖలె   డి) దాదాబాయి నౌరోజి

జ. డి) దాదాబాయి నౌరోజి

4. బెంగాల్ విభంజించబడిన సంవత్సరం.
   ఎ) క్రీ.శ.1885   బి) క్రీ.శ.1901
   సి) క్రీ.శ.1905   డి) క్రీ.శ.1911

జ. సి) క్రీ.శ.1905

5. బెంగాల్ విభజనను బ్రిటిష్ ప్రభుత్వమే వాపసు పొందిన సంవత్సరం.
   ఎ) క్రీ.శ.1901   బి) క్రీ.శ.1905
   సి) క్రీ.శ.1906   డి) క్రీ.శ.1911

జ. డి) క్రీ.శ.1911

6. తిలక్ మరాఠి భాషలో స్థాపించిన పత్రిక.
   ఎ) మరాఠా   బి) సంవాద కౌముది
   సి) సత్యార్థ ప్రకాశ   డి) కేసరి

జ. డి) కేసరి

7. 'స్వరాజ్యం నా జన్మ హక్కు' దానిని పొంది తీరుతానని ప్రకటించినవారు.
   ఎ) బిపిన్ చంద్రపాల్   బి) బాలగంగాధర తిలక్
   సి) లాలా లజపత్ రాయ్   డి) మోతిలాల్ నెహ్రూ

జ. బి) బాలగంగాధర తిలక్

8. రౌలత్ చట్టాన్ని అమల్లోకి తెచ్చిన ఉద్దేశం.

ఎ) తీవ్రగతిన ఆర్థిక సంస్కరణల కొరకు
బి) విప్లవాత్మక కార్యాచరణాలను అణిచివేయడానికి
సి) స్వరాజ్యం ఇవ్వడానికి
డి) దేశ విభజన కొరకు

జ. బి) విప్లవాత్మక కార్యాచరణాలను అణిచివేయడానికి

9. స్వరాజ్య పక్షాన్ని స్థాపించినవారు.

ఎ) మోతిలాల్ నెహ్రూ – చిత్తరంజన్ దాస్
బి) ముహ్మద్ ఆలిజిన్నా – శౌకత్ ఆలి
సి) సురేంద్ర నాథ బెనర్జి – దాదాబాయి నౌరోజి
డి) భగత్ సింగ్ – చిత్రరంజన్ దాస్

జ. ఎ) మోతిలాల్ నెహ్రూ – చిత్తరంజన్ దాస్

10. 1929నాటి లాహోర్ సమావేశానికి అధ్యక్షత వహించుకున్నవారు.

ఎ) మహాత్మాగాంధి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్
డి) మోతిలాల్ నెహ్రూ

జ. బి) జవహర్‌లాల్ నెహ్రూ

11. ఆంగ్లెయులారా భారతదేశం వదలి వెళ్ళండి ఉద్యమంలో గాంధీజీ స్వదేశీయులకు ఇచ్చిన పిలుపు.

ఎ) చేయి లేదా చావు
బి) స్వరాజ్యం నాజన్మహక్కు
సి) విముక్తి దివాన్
డి) పై వన్నియు

జ. ఎ) చేయి లేదా చావు

12. సుభాష్ చంద్రబోస్‌ను ప్రజలు ప్రేమగా ఇలా పిలిచారు.

ఎ) మహాత్మా
బి) నేతాజి
సి) బాపూజి
డి) చాచా

జ. బి) నేతాజి

13. సుభాష్ చంద్రబోస్ స్థాపించిన సైన్యం.

ఎ) భారతీయ జాతీయ సైన్యం
బి) స్వరాజ్య పక్షం
సి) జాతీయ కాంగ్రెస్
డి) సమాజవాది పక్షం

జ. ఎ) భారతీయ జాతీయ సైన్యం

14. స్వతంత్ర కార్మిక పక్షంను స్థాపించినవారు.

ఎ) జవహర్ లాల్ నెహ్రూ
బి) మహాత్మాగాంధి
సి) బి.ఆర్. అంబేద్కర్
డి) సర్దార్ వల్ల భాయ్ పటేల్

జ. సి) బి.ఆర్. అంబేద్కర్

15. భారతదేశ ఉక్కు మనిషిగా పిలువబడినవారు.

ఎ) సర్దార్ వల్లభాయ్ పటేల్
బి) మౌలానా అబ్దుల్ కలాం
సి) నెహ్రూ
డి) లాల్ బహదూర్ శాస్త్రీ

జ. ఎ) సర్దార్ వల్లభాయ్ పటేల్

16. పాకిస్తాన్ దేశ విభజనకు కారణమైన ముస్లిం లీగ్ నాయకుడు.

ఎ) మౌలానా అబ్దుల్ కలాం బి) శౌకత్ ఆలి

సి) మహ్మద్ ఆలి జిన్నా డి) గఫర్ ఖాన్

జ. సి) మహ్మద్ ఆలి జిన్నా

**II. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబివ్వండి.**

1. ఇల్బర్ట్ చట్టాన్ని ఎవరు అమల్లోకి తెచ్చారు?

జ. లార్డ్ రిప్పన్.

2. బ్రిటిష్ ప్రభుత్వం బెంగాల్ విభజనను ఎప్పుడు వాపసు పొందింది?

జ. 1911 లో

3. విప్లవకారుల ముఖ్య రహస్య సంఘటనలను పేర్కొనండి?

జ. అనుశీలన సమితి మరియు అభినవ భారతదేశం.

4. గాంధీజీ పోరాటపు ముఖ్య అస్త్రం ఏది ?

జ. సత్యాగ్రహం.

5. జలియన్ వాలా బాగ్ హత్యాకాండపు విచారణ కొరకు బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన కమిషన్ ఏది?

జ. హంటర్ కమిషన్.

6. జలియన్ వాలా బాగ్ హత్యాకాండానికి కారణమైన బ్రిటిష్ సైన్యాధికారి ఎవరు?

జ. జనరల్ డయర్.

7. నీలి ఉద్యమాన్ని రైతులు ఎక్కడ వ్యతిరేకించారు?

జ. చంపారణ్య జిల్లాలో

8. భారతీయ జాతీయ సైన్యపు (I.N.A) ఝాన్సి రెజిమెంట్‌కు ఎవరు నేతృత్వం వహించారు?

జ. కెప్టిన్ లక్ష్మి.

9. స్వతంత్ర భారతదేశ మొదటి న్యాయశాఖా మంత్రి ఎవరు?

జ. డా. బి.ఆర్. అంబేద్కర్.

10. స్వతంత్ర భారత దేశ మొదటి హోంమంత్రి ఎవరు?

జ. సర్దార్ వల్లభాయ్ పటేల్.

**III. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. స్వాతంత్ర్య పోరాటంలో మితవాదుల పాత్ర ఏమిటి?

జ.
- రాజ్యాంగ చౌకట్టులోపల మనవి ద్వారా తమ అవసరాలను ప్రభుత్వం ముందుంచేవారు.
- ప్రజలకు రాజకీయ విద్య ఇవ్వడానికి ప్రయత్నించారు.
- దేశ పరిశ్రమలను అభివృద్ధి చేయు అవసరాన్ని ఉంచారు.
- సైనికి ఖర్చులు తక్కువ చేయు అవసరాన్ని ముందుంచారు.

- భారతీయులకు ఉత్తమ విద్యనివ్వడం గురించి ఒత్తిడి చేశారు.
- పేదరికం గురించి అధ్యయనం జరిపి సమస్యలు పరిష్కరించడానికి పోరాడినారు.
- భారతదేశ సంపద బ్రిటన్‌కు సాగిపోవడం మరియు వాటి ఆటంక కారక పరిణామాలను ఎత్తి చూపారు.
- మితవాదుల ఈ పోరాటపు స్వరూపం ఉదారమైన దేశవాదపు కాలంగా ప్రసిద్ధి కెక్కింది.

2. స్వాతంత్ర్య పోరాటపు తీవ్రతను పెంచడంలో అతివాదుల పాత్ర ఏమి?

జ.
- మితవాదుల మృధుధోరణులకు బదులుగా తీవ్ర ప్రతిఘటనలను పోరాట తీవ్రంగా చేసుకొన్నారు.
- బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా దేశమంతటా వ్యతిరేకం ప్రారంభించారు.
- స్వదేశీ ఉద్యమాలను దేశమంతటా తీసుకెళ్ళారు.
- ఉత్తమ పరిపాలన అయినా కూడా స్వయం పరిపాలనకు ప్రత్యామ్నాయం కాలేదని ప్రతిపాదించారు.
- దీనిలో తిలక్ 'స్వరాజ్యం నా జన్మ హక్కు' దానిని పొంది తీరుతానని ప్రకటించారు.
- సంపూర్ణ స్వరాజ్యాన్ని పొందడం అతివాదుల లక్ష్యంగా ఉండేది.
- దార్మిక ఆచరణల ద్వారా ప్రజలను కలిపి బ్రిటిష్ వ్యతిరేక పోరాటానికి వారిని ఐకమత్యం చేశారు.
- కేసరి, మరాఠాలాంటి పత్రికల ద్వారా ప్రజలను చైతన్య పరిచి పోరాటాలకు ఉపయోగించుకున్నారు.

చరిత్ర కార్డ్-2

# స్వాతంత్ర్యోద్యమం

## అధ్యాయం - 8

**I. కింది వాటిలో సరైన జవాబును ఎన్నుకొని రాయండి :**

1. వీటిలో సరైన జవాబు గుంపు.

| A | B |
|---|---|
| 1) దేశీయ పత్రికల నియంత్రణ చట్టం | a) 1858 |
| 2) బ్రిటిన్ రాణి ప్రకటన | b) 1905 |
| 3) బెంగాల్ విభజన | c) 1906 |
| 4) ముస్లిం లీగ్ స్థాపన | d) 1878 |

A) 1-d, 2-a, 3-c, 4-b
B) 1-d, 2-a, 3-b, 4-c
C) 1-a, 2-d, 3-b, 4-c
D) 1-b, 2-a, 3-c, 4-d

జ: B) 1-d, 2-a, 3-b, 4-c

2.

| A | B |
|---|---|
| 1) బెంగాల్ విభజన రద్దు | a) 1919 |
| 2) సహాయ నిరాకరణోద్యమం | b) 1922 |
| 3) రౌలత్ చట్టం | c) 1920 |
| 4) స్వరాజ్ పక్ష స్థాపన | d) 1911 |

A) 1-d, 2-c, 3-a, 4-b
B) 1-c, 2-a, 3-b, 4-d
C) 1-d, 2-c, 3-b, 4-a
D) 1-a, 2-b, 3-c, 4-d

జ: A) 1-d, 2-c, 3-a, 4-b

3.

| A | B |
|---|---|
| 1) బెళగావి సమావేశం | a) 1927 |
| 2) లాహోర్ సమావేశం | b) 1930 |
| 3) జాన్ సైమన్ కమిషన్ | c) 1929 |
| 4) మొదటి రౌండ్ టేబుల్ పరిషత్తు | d) 1924 |

A) 1-b, 2-c, 3-d, 4-a
B) 1-a, 2-b, 3-c, 4-d

C) 1-b, 2-c, 3-a, 4-d
D) 1-c, 2-d, 3-b, 4-a

జ: B) 1-b, 2-c, 3-a, 4-d

4.

| A | B |
|---|---|
| 1) మూడవ రౌండ్ టేబుల్ పరిషత్ సమావేశం | a) 1942 |
| 2) క్విట్ ఇండియా ఉద్యమం | b) 1938 |
| 3) త్రిపురలో కాంగ్రెస్ సమావేశం | c) 1932 |
| 4) నేరు కార్యాచరణం | d) 1946 |

A) 1-c, 2-a, 3-d, 4-b
B) 1-b, 2-c, 3-d, 4-a
C) 1-a, 2-b, 3-c, 4-d
D) 1-c, 2-a, 3-b, 4-d

జ: D) 1-c, 2-a, 3-b, 4-d

**II. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబివ్వండి.**

1. లార్డ్ లిట్టన్ అమల్లోకి తెచ్చిన చట్టం ఏది?

జ. దేశీయ పత్రికల నియంత్రణ చట్టం.

2. మితవాదుల యుగం ఏది?

జ. భారతీయ జాతీయ కాంగ్రెస్ ప్రారంభపు 20 సంవత్సరాలు.

3. సంపద కారిపోవడం సిద్ధాంతం అనగానేమి?

జ. దాదా బాయి నౌరోజిగారు ఇంగ్లాండుకు తరిలిపోతున్నం సంపద గురించి చేసిన విశ్లేషణ.

4. మితవాదులను రాజకీయ బిక్షువులు అని ఎవరు పిలిచారు? ?

జ. అతివాదులు.

5. విప్లవకారుల బలమైన నమ్మకం ఏది?

జ. ఆంగ్లేయులను హింసాత్మక మార్గం నుండి మాత్రమే భారతదేశం నుండి తరిమేయవచ్చు.

6. ఏ కాలఘట్టాన్ని గాంధీయుగం అని పిలుస్తారు?

జ. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో 1920 నుండి 1947 వరకుగల కాలం.

7. గాంధీజీ రౌలత్ చట్టాన్ని వ్యతిరేకించడానికి కారణమేమి?

జ. సందేశం ఆధారంగా ప్రజలను బంధించి విచారణ జరుపు అధికారం న్యాయమూర్తులకు ఇచ్చినందున.

8. సమాజవాదులు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఏ నమోదుల ద్వారా కార్యతంత్రాలను అమల్లోకి తెచ్చారు?

జ. 'ది ఫ్రీడం స్ట్రగల్ ఫ్రంట్'.

9. భారత్-పాకిస్తాన్ దేశాల సరిహద్దును గుర్తించిన కమిషన్ ఏది?

జ. ర్యాడక్లిఫ్ కమిషన్.

10. భారతదేశ స్వాతంత్ర్య సందర్భంలో భారతదేశ వైశ్రాయ్‌గా ఎవరు ఉండిరి?

జ. లార్డ్ మౌంట్ బ్యాటన్.

**III. కింది వాటిలో సరైన జవాబు గుంపును ఎన్నుకొని రాయండి.**

| A | B |
|---|---|
| 1) లార్డ్ మౌంట్ బ్యాటన్ | a) భారతీయ జాతీయ కాంగ్రెస్ స్థాపకలు |
| 2) ఎ. ఓ. హ్యూమ్ | b) సంపద కారిపోవు సిద్ధాంతం |
| 3) దాదా బాయి నౌరోజి | c) బెంగాల్ విభజన |
| 4) లార్డ్ కర్జన్ | d) స్వాతంత్ర్య సమయంలో భారతదేశ వైశ్రాయ్ |

A) 1-d, 2-a, 3-b, 4-c
B) 1-d, 2-b, 3-a, 4-c
C) 1-d, 2-a, 3-b, 4-c
D) 1-a, 2-b, 3-c, 4-d

జ: B) 1-d, 2-b, 3-a, 4-c

2.

| A | B |
|---|---|
| 1) బాలగంగాధర తిలక్ | a) పరోక్ష వ్యతిరేకం |
| 2) గాంధీజీ | b) ఖిలాఫత్ ఉద్యమం |
| 3) జనరల్ డయర్ | c) స్వరాజ్యం నా జన్మ హక్కు |
| 4) మహ్మద్ ఆలి శౌకత్ ఆలి | d) జలియన్ వాలా బాగ్ హత్యాకాండ |

A) 1-c, 2-b, 3-a, 4-d
B) 1-c, 2-d, 3-b, 4-a
C) 1-d, 2-a, 3-b, 4-c
D) 1-c, 2-a, 3-d, 4-b

జ: D) 1-c, 2-a, 3-d, 4-b

3.

| A | B |
|---|---|
| 1) రాజ్యాంగ కమిషన్ | a) సుభాష్ చంద్రబోస్ |
| 2) వైశ్రాయ్ | b) జాన్ సైమన్ |
| 3) ముస్లిం లీగ్ | c) మహ్మద్ ఆలి జిన్నా |
| 4) ఫార్వర్డ్ బ్లాక్ | d) ఇర్విన్ |

A) 1-a, 2-b, 3-c, 4-d
B) 1-b, 2-d, 3-c, 4-a
C) 1-b, 2-d, 3-a, 4-c
D) 1-a, 2-d, 3-b, 4-c

జ: D) 1-a, 2-d, 3-b, 4-c

4. A B

1) కేసరి మరియు మరాఠా a) గాంధీజీ
2) హరిజన మరియు హింద్ స్వరాజ్ b) సుభాష్ చంద్ర బోస్
3) ఆజాద్ హింద్ రేడియో c) డా. బి. ఆర్. అంబేద్కర్
4) బహిష్కృత భారతదేశం మరియు జనతా d) బాలగంగాధర తిలక్

A) 1-c, 2-b, 3-a, 4-d
B) 1-a, 2-d, 3-b, 4-c
C) 1-d, 2-a, 3-c, 4-b
D) 1-d, 2-a, 3-b, 4-c

జ: D) 1-d, 2-a, 3-b, 4-c

5. A B

1) నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తారు. a) గాంధీజీ
2) చేయి లేదా చావు b) బాలగంగాధర తిలక్
3) స్వరాజ్యం నా జన్మ హక్కు c) జవహర్ లాల్ నెహ్రూ
4) పోరాటం ప్రజా ప్రభుత్వం కొరకే గాని సమాజ వాదానికి కాదు d) సుభాష్ చంద్ర

A) 1-b, 2-c, 3-d, 4-a
B) 1-a, 2-d, 3-b, 4-c
C) 1-d, 2-a, 3-c, 4-b
D) 1-d, 2-a, 3-b, 4-c

జ: D) 1-d, 2-a, 3-b, 4-c

## చరిత్ర కార్డ్-3

# స్వాతంత్ర్యోద్యమం

## అధ్యాయం - 8

**I. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబివ్వండి.**

1. భారతీయులను బ్రిటన్ ప్రజలుగా పరిగణించిన ప్రకటన ఏది?

జ. 1858 నాటి రాణి ప్రకటన.

2. మితవాదుల నమ్మకం ఏది?

జ. ఆంగ్లేయుల పరిపాలన మరియు న్యాయకౌరత.

3. లార్డ్ కర్జన్ పరిపాలనాత్మక నెపం ఒడ్డి బెంగాల్ విభజన ప్రణాళికను రూపించడానికి కారణమేమి?

జ. బెంగాల్‌యొక్క బ్రిటన్ వ్యతిరేక భావన మరియు కార్యాచరణాల కేంద్రంగా ఉండేది.

4. విప్లవకారులు ఏ కల కన్నారు?

జ. సంపూర్ణ స్వాతంత్ర్యం.

5. అతివాదియై ఉండి తరువాత విప్లవకారుడిగా రూపుగొన్న ముఖ్య నాయకుడు ఎవరు?

జ. అరవింద్ ఘోష్.

**III. కింది ప్రశ్నలకు నాలుగు వాక్యాలలో సమాధానాలివ్వండి.జవాబివ్వండి.**

1. సామాజిక మరియు ఆర్థిక స్వాతంత్ర్యం లభించనచో, రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు. ఈ వ్యాఖ్యానం నేపథ్యంలో డా. బి. ఆర్. అంబేద్కర్ మాటలకు పుష్టినింపండి?

జ.
- మన దేశాన్ని పరిపాలించువారు మన వారే అయినప్పటికీ కూడా అసమానత్వం మరియు పేదరికాలు అలాగే మిగిలాయి.
- వీరు కుల వ్యవస్థ గురించి అధ్యయనం జలిపి, దాని వినాశనానికి పోరాటాలు రూపించారు.
- మహ్మద్ మరియు కాలారాం ఉద్యమాలను రూపించారు.
- 3 రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొని హరిజనోద్ధరణకు అమూల్యమైన సలహాలిచ్చారు.
- అస్పృశ్యుల రక్షణకొరకు ప్రత్యేక ఎన్నికల క్షేత్రాల రిజర్వేషన్ కొరకు పోరాడినారు.
- బహిష్కృత హితకారుల సభా అను సంఘటనలతోపాటు 'స్వతంత్ర కార్మిక పక్షం' ద్వారా అస్పృశ్యతా నివారణకు పోరాడినారు.
- ప్రబుద్ధ భారతదేశం, మూకనాయక, జనతల, బహిష్కృత భారతదేశం మొదలగు పత్రికల ద్వారా సామాజిక, ఆర్థిక, అసమానతల నివారణకు పోరాడినారు.
- రాజ్యాంగంలో సమానత్వాన్ని ప్రతిపాదించి అస్పృశ్యతా ఆచరణకు వ్యతిరేక చట్ట రక్షణ నిచ్చారు.

2. జవహర్ లాల్ నెహ్రూను 'నవభారతదేశ శిల్పి' అని పిలువబడింది. ఈ వ్యాఖ్యానాన్ని నిర్వచించండి?

లేదా

నెహ్రూ ప్రధానమంత్రి అయిన తరువాత దేశానికి చేసిన ప్రముఖ సేవలను వివరించండి.

జ.
- దేశీయ సంస్థానాల విలీనానికి శ్రమించారు.
- భాషలవారిగా ప్రాంతాలను రచించి, ప్రజాప్రభుత్వానికి బునాది వేశారు.
- మిశ్రమ ఆర్థిక పద్ధతి ద్వారా భారతదేశ ఆర్థికాభివృద్ధికి శ్రమించారు.
- బృహత్ పరిశ్రమల ద్వారా పారిశ్రామిక పితామహుడు అనిపించుకొన్నాడు.
- పంచవార్షిక ప్రణాళికలను అమల్లోకి తీవడం ద్వారా దేశాభివృద్ధికి ముందాలోచన రాశారు.
- అలీన విధానం ద్వారా భారతదేశ విదేశాంగ పద్ధతియొక్క శిల్పి అనిపించుకున్నారు.
- పంచశీల తత్వాల ఆధారంగా యుద్ధాలకు దూరంగా ఉండి శాంతి సహజీవన సూత్రాల పరిపాలనను అమలు చేశారు.
- సమాజవాది మరియు కమ్యూనిస్ట్ విచారాల గురించి మృధుధోరణుల ద్వారా సంపూర్ణ ప్రజాప్రభుత్వానికి ప్రాధాన్యత నిచ్చారు.

3. రైతులు మరియు కార్మిక సంఘటనలు స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర వహించాయని ఎలా చెప్పగలరు?

జ.
- జమీన్దారులు మరియు యూరోపియన్ ప్లాంటర్లకు వ్యతిరేకంగా రైతులు చాలా చోట్ల తిరుగుబాట్లు చేశారు.
- చంపారణ్య జిల్లాలో నీలి పంటలు పండించడాన్ని వ్యతిరేకించారు.
- ఆర్థిక భూశిస్తు పెరుగుదలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు.
- సహాయ నిరాకరణోద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాలలో రైతులు సక్రమంగా పాల్గొన్నారు.
- వ్యతిరేక వర్గాల విచార ధారల నుండి నిర్మించబడిన కిసాన్ సభ ద్వారా పోరాటాలు రూపించారు.
- మహారాష్ట్రలో రైతులు తక్కువ కూలికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారు.
- కార్మిక సంఘటనలు తమ్మ హక్కుల కొరకు పోరాడుతూ కార్మికులలో చైతన్యం కల్గించారు.
- జనుము, బట్టల యంత్రాలు మరియు రైల్వేకూలి కార్మికులు తమ డిమ్యాండ్ల (అవసరాల) కొరకు ఐకమత్యంగా పోరాడినారు.

4. స్వాతంత్ర్య సంగ్రామంలో సంతాలక బుడ కట్టు తిరుగుబాట్లను భారతీయ ప్రాధాన్యతా పోరాటం అని ఎలా చెప్పగలరు.

జ.
- ఆంగ్లేయుల శాశ్వత జమీన్దారి పద్ధతి వలన ఈ ప్రజలు నిరాశ్రయులయ్యారు.
- వీరి భూమి జమీన్దారుల చేతిక వెళ్ళిపోయింది.
- బెంగాల్ జమీన్దారులు, లావాదేవీదారులు, కంపెని ప్రభుత్వం నేరుగా శోషణకు కారకులయ్యారు.
- కంపెని బుడకట్టువారిని శాంతి మరియు సభ్యతను శోషణకు ఉపయోగించుకొండి.
- అసమాధానితులైన బుడకట్టువారు రహస్య సభలు నిర్వహించి, జమీన్దారులు మరియు ఉన్నత

వర్గాలను లూటీ చేశారు.

- వీరు వారి శత్రువులను హత్య చేశారు.
- దీనివలన జమీన్దారులు, లావాదేవీదారులు పారిపోయారు.
- తిరుగుబాటును అణచివేయడానికి ఆంగ్లేయులు సైన్యాన్ని ఉపయోగించుకున్నారు.
- బుడకట్టువారి తిరుగుబాటు అనేక పోరాటాలకు ప్రేరణ అయింది.

5. స్వాతంత్ర్య పోరాటంలో సుభాష్ చంద్రబోస్ పాత్ర 'ఒక మైలు రాయి'. నిరూపించండి?

జ.
- గాంధీజీగారి శాంత పోరాటానికి బదులుగా విదేశాలలో స్థిరపడిన భారతీయులను ఐక్యంచేసి, పోరాడటానికి ప్రేరేపించారు.
- సమాజవాద వ్యతిరేక వర్గాలలాగా విచారవు నేపథ్యంలో నెహ్రూ మరియు నేతాజి కాంగ్రెస్ సమాజవాద పక్షం స్థాపించారు.
- ప్రగతిపర మరియు తీవ్రతర ఆశయాలను ఎత్తి చూపి ఫార్వర్డ్ బ్లాక్ అను పక్షం స్థాపించారు.
- జర్మన్‌కు చెందిన హిట్లర్ సహాయం పొందడం ద్వారా జర్మనీలో భారతీయ యుద్ధ ఖైదీలను ఐక్యం చేశారు.
- 'ఆజాద్ హింద్ రేడియో' ద్వారా తమం భాషలను ప్రసారం చేసి, పోరాటానికి ప్రేరేపించాడు.
- రాన్ బిహారి బోస్‌తో చేయి కలిపి ఐ.ఎన్.ఎ ను స్థాపించాడు.
- భారతీయ జాతీయ సైన్యవు మహిళా రెజిమెంట్‌కు కెప్టెన్ లక్ష్మి నేతృత్వం వహించునట్లు చేశాడు.
- నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తానని ప్రమాణం చేస్తున్నాను అను ప్రకటన ద్వారా ఢిల్లీ చలో ఉద్యమానికి చోదకం ఇచ్చారు.

6. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పాత్ర ఏమిటి

జ.
- గాంధీజీ తమ పోరాటంలో అహింస మరియు సత్యాగ్రహంను ముఖ్య అస్త్రంగా ఉపయోగించుకున్నారు.
- చౌరిచౌరా ఘటనకు నేతృత్వం వహించారు.
- రౌలత్ చట్టాన్ని వ్యతిరేకించి, సత్యాగ్రహం చేశారు.
- ముస్లిం భాగస్వామ్యానికి ఖిలాఫత్ ఉద్యమానికి మద్ధతునిచ్చారు.
- సహాయ నిరాకరణోద్యమం ద్వారా బ్రిటిష్ ప్రభుత్వంలో వ్యతిరేఖ వాతావరణం ఏర్పరచారు.
- చట్ట భంగ ఉద్యమానికి పూర్తిబాధ్యత తీసుకొని, దండి సత్యాగ్రహానికి చోదకమిచ్చారు.
- ఆంగ్లేయులారా భారతదేశం వదిలివెళ్ళండి ఉద్యమానికి పిలవు నిచ్చారు.

7. సహాయ నిరాకరణోద్యమాన్ని వివరించండి?

జ.
- గాంధీజీ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా 1920 లో ఈ ఉద్యమానికి పిలుపునిచ్చాడు.
- విద్యార్థులు, లాయర్లు, గొప్ప వ్యక్తులు ఉద్యమానికి మద్ధతునిచ్చి పాఠశాలలు, కళాశాలలను, న్యాయాలయాలను, పురస్కారాలను బహిష్కరించారు.
- బ్రిటన్ రాజకుమారుని భారతదేశ సందర్శనకు వ్యతిరేకంగా దేశమంతటా ప్రతిఘటనలు జరిగాయి.

- ఉత్తర ప్రదేశ్‌లోని చౌరిచౌరా అనుచోట 1922లో ఉద్యమం జరిగి, గోలీబార్ జరిగి పోలీసుల సజీవ దహనం అయింది.
- చౌరిచౌరా ఘటనకు గాంధీజీని నేరుగా బాధ్యున్ని చేసిన బ్రిటిష్ ప్రభుత్వం వారిని జైలుకు పంపింది.
- 1922లో మోతిలాల్ నెహ్రూ, సి.ఆర్. దాస్‌లు స్వరాజ్య పక్షాన్ని స్థాపించారు.
- భారతీయులను కలుపుకోని సైమన్ కమిషన్‌ను బహిష్కరించడమైనది.
- సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో లాలాలజపతి రాయ్ గారు తొక్కిసలాటలో మరణం చెందారు.

8. శాసనోల్లంగనోద్యమాన్ని వివరించండి.

జ.
- గాంధీజీ వైస్రాయ్ ఇర్విన్ ముందు ఉప్పుమీద పన్నుల రద్దుతోపాటు పదకొండు కోరికలు పెట్టాడు దీనిని ఇర్విన్ పరిష్కరించలేదు.
- ఉప్పుమీద పన్నులను వ్యతిరేకించి, తామే ఉప్పు తయారుచేసి శాసనోల్లంఘున ఉద్యమాన్ని ప్రారంభించాడు.
- ఈ ఉద్యమం దేశంలోని చాలాభాగాలలో ఆంగ్లేయుల చట్టాలను వ్యతిరేకించడానికి వ్యాపించి ప్రేరేపించింది.

9. ఆంగ్లేయులారా భారతదేశం వదలి వెళ్ళండి ఉద్యమాన్ని వివరించండి?

జ.
- క్రిప్స్ కమిషన్‌ను వ్యతిరేకించి ఆంగ్లేయులారా భారతదేశం వదలి వెళ్ళండి ఉద్యమం రూపుదాల్చింది.
- గాంధీజీ భారతీయులకు చేయండి లేదా చావండి పిలుపు నిచ్చారు.
- ఉద్యమ నేపథ్యంలో పోరాట నాయకులను బంధనానికి గురిచేశారు.
- కాంగ్రెస్ నాయకులు బంధనం ఉన్న కారణంగా కాంగ్రెస్సేతర సంఘటనలు పోరాటంలో ముఖ్య పాత్ర వహించాయి.
- తరువాతి ఉద్యమ నేతృత్వాన్ని జయప్రకాష్ నారాయణ వహించుకున్నారు.
- సమాజవాదులు 'ది ఫ్రీడమ్ స్ట్రగల్ ఫ్రంట్' అను నమోదు ద్వారా కార్య తంత్రాలు అమల్లోకి తెచ్చారు.
- కార్మికులకు తర్ఫీదునివ్వడం ద్వారా పోరాటంలో పాల్గొనునట్లు పిలుపునిచ్చారు.
- ఈ ఉద్యమంలో ముస్లిం లీగ్ పాల్గొనలేదు.

## చరిత్ర కార్డ్-1

# స్వాతంత్ర్యానంతర భారతదేశం

## అధ్యాయం - 9

**I. కింది వాటిలో సరైన జవాబును ఎన్నుకొని రాయండి :**

1. భారతదేశం మరియు పాకిస్తాన్ అను రెండు స్వతంత్ర దేశాల ఉనికికి కారణమైన నివేదిత.
   ఎ) మౌంట్ బ్యాటన్ నివేదిక బి) సైమన్ కమిషన్ నివేదిక
   సి) క్రిప్స్ నివేదిక డి) హంటర్స్ నివేదిక
   జ. ఎ) మౌంట్ బ్యాటన్ నివేదిక
2. భారతదేశ విభజన వలన ఏర్పడిన ఒక ఘోర పరిణామం.
   ఎ) పేదరిక సమస్య బి) నిరుద్యోగ సమస్య
   సి) విద్యాసమస్య డి) నిరాశ్రముల సమస్య
   జ. డి) నిరాశ్రముల సమస్య
3. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనియొక్క చివరి గవర్నర్ జనరల్.
   ఎ) లార్డ్ డల్ హౌసి బి) లార్డ్ మౌంట్ బ్యాటన్
   సి) ర్యాడ్ క్లిప్ డి) ఇర్విన్
   జ. డి) లార్డ్ మౌంట్ బ్యాటన్
4. భారతదేశ ప్రథమ ప్రధాన మంత్రి.
   ఎ) నెహ్రూ బి) వల్లభాయ్ పటేల్
   సి) మౌంట్ బ్యాటన్ డి) డా॥ రాజేంద్ర ప్రసాద్
   జ. ఎ) నెహ్రూ
5. భారతదేశ ప్రథమ రాష్ట్రపతి.
   ఎ) నెహ్రూ బి) డా॥ రాజేంద్ర ప్రసాద్
   సి) వల్లభాయ్ పటేల్ డి) లాల్ బహుదూర్ శాస్త్రి
   జ. సి) వల్లభాయ్ పటేల్
6. మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సంవత్సరం.
   ఎ) 1950 జనవరి 26 బి) 1949 నవంబర్ 26
   సి) 1947 ఆగష్టు 15 డి) 1950 ఆగష్టు 15
   జ. ఎ) 1950 జనవరి 26
7. ఆంగ్లేయులు భారతదేశం వదలి వెళ్ళునప్పుడు భారతదేశంలోని మొత్తం సంస్థానాలు.
   ఎ) 572 బి) 562 సి) 652 డి) 563
   జ. బి) 562

8. భారతదేశంలో ‘ఉక్కుమనిషి ’గా ప్రసిద్ధి చెందినవారు.

ఎ) దాదాబాయి నౌరోజి　　బి) సర్దార్ వల్లబాయ్ పటేల్

సి) జవహర్ లాల్ నెహ్రూ　　డి) గోపాల కృష్ణ గోఖలే

జ. బి) సర్దార్ వల్లబాయ్ పటేల్

9. భారతదేశ మొదటి హోంమంత్రి

ఎ) జవహర్ లాల్ నెహ్రూ　　బి) మహాత్మాగాంధి

సి) దాదాబాయి నౌరోజి　　డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

జ. డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. భారతదేశ కూటమిలో జునాగడ్ కలుపబడిన సంవత్సరం.

ఎ) 1947　　బి) 1949　　సి) 1948　　డి) 1950

జ. బి) 1949

11. 1948లో భారతదేశ కూటమిలో విలీనమైన సంస్థానం.

ఎ) జునాగడ్　　బి) హైదరాబాద్

సి) కాశ్మీర్　　డి) ఔద్

జ. బి) హైదరాబాద్

12. భారతదేశ కూటమిలో కలువకుండా స్వతంత్రంగా ఉండటానికి ఇష్టపడిన కాశ్మీర్ రాజు.

ఎ) హరిసింగ్　　బి) షేక్ అబ్దుల్లా

సి) రజాక్　　డి) రణజిత్ సింగ్

జ. ఎ) హరిసింగ్

13. ‘పాక్ ఆక్రమిత ప్రదేశం’ అని ఇప్పుడుకూడా పిలువబడుతున్న ప్రదేశం.

ఎ) కాశ్మీర్‌లోని ఈశాన్య భాగం　　బి) కాశ్మీర్‌లోని ఆగ్నేయ భాగం

సి) కాశ్మీర్‌లోని వాయువ్య భాగం　　డి) కాశ్మీర్‌లోని నైఋతి భాగం

జ. సి) కాశ్మీర్‌లోని వాయువ్య భాగం

14. 1963లో భారతదేశ కేంద్ర పరిపాలనకులో నైన ప్రదేశం.

ఎ) పాండిచ్చేరి　　బి) ఢిల్లీ

సి) గోవా　　డి) లక్షదీవులు

జ. ఎ) పాండిచ్చేరి

15. ఇది భారతదేశంలోని పోర్చుగీసుల వలస స్థావరం.

ఎ) మాహె　　బి) గోవా

సి) మచలీపట్టణం　　డి) కొచ్చిన

జ. బి) గోవా

16. 1987 వరకు కేంద్ర పాలిత ప్రదేశంగా ఉండి, తరువాత రాష్ట్ర హోదా పొందిన ప్రదేశం.

ఎ) గోవా బి) పాండిచ్చేరి

సి) మాహె డి) కాశ్మీర్

జ. ఎ) గోవా

17. జస్టిస్ ఫజల్ ఆలి కమిషన్ నిర్మాణమైన సంవత్సరం.

ఎ) 1935 బి) 1950

సి) 1947 డి) 1953

జ. డి) 1953

18. 1953 లో నిర్మాణమైన మొదటి భాషాప్రాతిపదిక రాష్ట్రం.

ఎ) కర్నాటక బి) తమిళనాడు

సి) ఆంధ్రప్రదేశ్ డి) కేరళ

జ. సి) ఆంధ్రప్రదేశ్

19. రాష్ట్ర పునర్విభజన చట్టం అమల్లోకి వచ్చిన సంవత్సరం.

ఎ) 1973 బి) 1956

సి) 1955 డి) 1950

జ. బి) 1956

20. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం ఉనికిలోకి వచ్చిన రాష్ట్రాల సంఖ్య.

ఎ)14 రాష్ట్రాలు బి) 28 రాష్ట్రాలు

సి) 15 రాష్ట్రాలు డి) 30 రాష్ట్రాలు

జ. ఎ)14 రాష్ట్రాలు

21. మైసూరు రాష్ట్రం ఉనికిలోనికి వచ్చిన సంవత్సరం.

ఎ) 1956 ఆగష్టు 15 బి) 1956 నవంబర్ 1

సి) 1973 నవంబర్ 1 డి) 1950 జనవరి 26

జ. బి) 1956 నవంబర్ 1

22. మైసూరు రాష్ట్రం కర్నాటక అని నామకరణం చెందిన సంవత్సరం.

ఎ) 1956 బి) 1973

సి) 1937 డి) 1950

జ. బి) 1973

II. **కింది ప్రశ్నలకు ఒకటి / రెండు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు ఎదుర్కొన్న సమస్యలేవి?

జ. నిరాశ్రయుల సమస్య, మత కలహాలు, ప్రభుత్వ నిర్మాణం, దేశీయ సంస్థానాల విలీనీకరణం, ఆహార ఉత్పత్తి, వ్యవసాయం మరియు పరిశ్రమం అభివృద్ధి.

2. నిరాశ్రయుల సమస్యను భారతదేశం ఎలా ఎదుర్కొంది?

జ. నిరాశ్రయులకు వసతి, ఉద్యోగం, భూమి, విద్య, ఆరోగ్యం, సామాజిక వాతావరణం నిర్మించి ఇవ్వడంలో కావలసిన ప్రయత్నాలు చేయడమైనది.

3. స్వతంత్ర భారతదేశ మొదటి గవర్నర్ జనరల్ ఎవరు?

జ. మౌంట్ బ్యాటన్.

4. భారతదేశ మొదటి ప్రధానమంత్రి ఎవరు?

జ. జవహర్ లాల్ నెహ్రూ.

5. భారతదేశ రాజ్యాంగం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

జ. 1950 జనవరి 26.

6. భారతదేశ మొదటి రాష్ట్రపతి ఎవరు?

జ. డా. బాబు రాజేంద్ర ప్రసాద్.

7. మన రాజ్యాంగానికి 4 వ తిద్దుపడివలన చేర్చబడిన అంశాలు ఏవి?

జ. లౌకిక మరియు సమాజవాదం.

8. భారతదేశం ఏ మాదరి ప్రజాప్రభుత్వం కలిగినది?

జ. పార్లమెంటు మాదరి ప్రజాప్రభుత్వం.

9. ఉక్కు మనిషిగా ఎవరు ప్రసిద్ధి చెందినారు?

జ. వల్లభాయ్ పటేల్.

10. స్వాతంత్ర్య పొందినప్పుడు భారతదేశంలో ఎన్న సంస్థానాలు ఉండేవి?

జ. 562.

11. ఆంగ్లేయులు దేశ విభజన చేసినప్పుడు సంస్థానాలకు ఇచ్చిన 3 అవకాశాలు ఏవి?

జ. • భారతదేశ కూటమిలో చేరవచ్చు • పాకిస్తాన్‌లో చేరవచ్చు • స్వతంత్రంగా ఉండవచ్చు.

12. భారతదేశ కూటమిలో విలీనమైన సంస్థానాలకు ఇచ్చిన సౌకర్యాలు తెల్పండి.

జ. • రాజధనం నిర్దిష్టం • కొన్ని సంపదాలు మరియు హోదానివ్వడం.

13. సంస్థానాలకు ఇచ్చిన రాజధనం మరియు హోదాలను భారతదేశం ఎప్పుడు రద్దు చేసింది?

జ. 1969లో.

14. భారతీయ కూటమిలో విలీనం చెందడానికి వ్యతిరేకించిన సంస్థానాలు ఏవి?

జ. జునాగడ్, హైదరాబాద్ మరియు జమ్ము – కాశ్మీర్.

15. భారతీయ కూటమిలో దేశీయ సంస్థానాల విలీనానికి ఎవరు నేతృత్వం వహించారు?
జ. వల్లభాయ్ పటేల్.
16. పాండిచ్చేరి ఎప్పుడు భారతదేశ కేంద్రపాలిత ప్రదేశం అయింది?
జ. 1963.
17. గోవా రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం ఏది?
జ. 1987.
18. విశాలాంధ్ర నిర్మాణం కొరకు ఉపవాసంతో ఎవరు అసువులుబాసారు?
జ. పొట్టి శ్రీరాములు.
19. ఫజల్ ఆలి కమిషన్ ఎప్పుడు నిర్మాణమైంది?
జ. 1953.
20. ఫజల్ ఆలి కమిషన్‌లోని సభ్యులను తెల్పండి. .
జ. K.M. మాలిక్కర్, H.N. కుంజ్రు.
21. భారతీయ మొదటి భాషా ప్రాతిపదిక రాష్ట్రం ఏది?
జ. ఆంధ్రప్రదేశ్.
22. రాష్ట్ర పునర్విభజన చట్టం అమల్లోకి వచ్చిన సంవత్సరం ఏది?
జ. 1956.
23. 1956 నాటి రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం భారతదేశంలో నిర్మాణమైన రాష్ట్రాలు ఎన్ని?
జ. 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు.
24. మైసూరు రాష్ట్రం ఎప్పుడు ఉనికిలోనికి వచ్చింది?
జ. 1956.
25. మైసూరు రాష్ట్రానికి కర్నాటక అని ఎప్పుడు పునర్ నామకరణం చేయబడింది?
జ. 1973 నవంబర్ – 1.

**III. కింది ప్రశ్నలకు నాలుగు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. జునాగడ్ సంస్థానం భారతదేశంలో ఎలా విలీనమైంది?
జ.
- జునాగడ్ నవాబ్ తన సంస్థానాన్ని పాకిస్తాన్‌లో చేర్చడానికి ఇష్టపడ్డాడు.
- జునాగడ్ ప్రజలు నవాబుకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.
- నవాబు పాకిస్తాన్‌కు పారిపోయాడు.
- ప్రజల ఆశయం ప్రకారం 1949లో జునాగడ్ భారతీయ కూటమిలో చేర్చబడినది.

2. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఎలా విలీనమైనది?
జ.
- హైదరాబాద్ నిజామ్ స్వతంత్రంగా ఉండటానికి భారతదేశంలో కలవడానికి నిరాకరించాడు.
- ఆ సమయంలో రైతులు నిజామ్ మరియు జమీన్దారులకు వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతుండేది.

- నిజామ్ దళమైన రజాకారులకు వ్యతిరేకంగా ప్రజల వ్యతిరేకం ఉండేది.
- భారతదేశ సైన్యం నిజామ్‌ను ఓడించి 1948లో హైదరాబాద్‌ను భారతదేశంలో విలీనం చేసింది.

3. జమ్ము-కాశ్మీర్ సమస్యను సంక్షిప్తంగా వివరించండి.

జ.
- జమ్ము-కాశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉండటానికి నిర్ణయించాడు.
- పాకిస్తాన్ స్థానిక ముస్లిం బుడకట్టు ప్రజలను దాడి చేయునట్లు ప్రేరేపించింది.
- రాజు హరిసింగ్ కోరికమేరకు భారతదేశం సమరం చేసింది.
- షేక్ అబ్దుల్లా మద్ధతుతోరాజు హరిసింగ్ కొన్ని షరతులతో కాశ్మీర్‌ను భారతదేశంలో విలీనం చేయడానికి ఒప్పుకొన్నాడు.
- కాశ్మీర్‌లోని ఒక భాగం పాకిస్తాన్ వశంలో ఉండిపోయింది.
- భారతదేశం ప్రపంచ సంస్థకు ఫిర్యాదు చేసింది.
- ప్రపంచ సంస్థ 01-01-1949లో యుద్ధ విరామాన్ని ప్రకటించింది.

4. పాండిచ్చేరి ఫ్రెంచివారినుండి ఎలా విముక్తి చేయబడింది.

జ.
- స్వాతంత్ర్యానంతరం ఫ్రెంచ్ వర్తకులు కారైకల్, మాహె మరియు చంద్రనగర్‌లమీద పట్టు కొన సాగించాయి.
- ఇవి భారతదేశంలో కలవాలని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ మరియు ఇతర సంస్థల పోరాట ఫలంగా 1954లో ఈ ప్రదేశాలు భారతదేశంలో చేర్చబడ్డాయి.

## చరిత్ర కార్డ్-2

# స్వాతంత్ర్యానంతర భారతదేశం

### అధ్యాయం - 9

**I. కింది ప్రశ్నలకు ఐదారు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. భారతదేశంలో వేరే అన్నింటి సంస్థానాల విలీనం కంటే కాశ్మీర్ విలీనం విశిష్టమైనది ఎందుకు?

జ.
- రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉండటానికి నిర్ణయించాడు.
- కాశ్మీర్ భారతదేశంలో కలిసి పోవచ్చని పాకిస్తాన్ కాశ్మీర్‌లోని ముస్లిం బుడకట్టు ప్రజలు దాడి చేయునట్లు ప్రేరేపించింది.
- షేక్ అబ్దుల్లాకు చెందిన నేషనల్ కాన్ఫరెన్స్ పక్షం భారతదేశంతో గుర్తించు కోవడానికి పోరాటం చేసింది.
- రాజు హరిసింగ్ భారతదేశ సహాయం కోరినాడు.
- పాకిస్తాన్ ఉద్దేశం విఫలమై కాశ్మీర్ కొన్ని షరతులతో భారతదేశంలో విలీనమైంది.
- కాశ్మీర్‌లోని కొన్ని భాగాలు పాకిస్తాన్ వశంలో ఉండిపోయాయి.
- దీనికి వ్యతిరేకంగా భారతదేశం ప్రపంచ సంస్థకు ఫిర్యాదు చేసింది.
- ప్రపంచ సంస్థ 01-01-1949 న యుద్ధ విరామానికి ఆదేశం ఇచ్చింది.
- కాశ్మీర్‌లోని వాయువ్య ప్రదేశాన్ని పాక్ ఆక్రమిత ప్రదేశమని ఇప్పుడు కూడా పిలువబడుతోంది.

2. భాషల వారిగా ప్రాంతాల విభజన విధానాన్ని వివరించండి?

జ.
- బ్రిటిష్ మరియు దేశీయ సంస్థానాలలో మాట్లాడు భాషలో పరిపాలన జరుగుతుండేది.
- ఈ నేపథ్యంలో దేశమంతటా భాషలవారిగా రాష్ట్రాలను ఏర్పాటు చేయాలనే పిలుపు తీవ్రమైంది.
- విశాలాంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని పొట్టి శ్రీరాములు నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించాడు.
- ఈ కోరిక తీవ్ర స్వరూపం పొందడం వలన ప్రభుత్వం 1953లో ఫజల్ ఆలి కమిషన్ నిర్మించింది.
- 1953లో మొదటి భాషాప్రాతిపదిక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిర్మాణమయింది.
- ఫజల్ ఆలి కమిషన్ ప్రకారం 1956లో రాష్ట్ర పునర్విభజన చట్టం అమల్లోకి వచ్చింది.
- ఈ చట్టం ప్రకారం దేశంలో 14 రాష్ట్రాలు 6 కేంద్ర పాలిత ప్రాంతాలు ఏర్పడ్డాయి.

చరిత్ర కార్డ్–3

# స్వాతంత్ర్యానంతర భారతదేశం

## అధ్యాయం – 9

**I. కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. దేశీయ సంస్థానాల విలీనీకరణాన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థవంతంగా నిర్వహించాడు. ఈ వ్యాఖ్యానాన్ని నిర్వచించండి?

జ.
- భారతదేశం స్వాతంత్ర్యంపొందినప్పుడు దేశంలో 562 సంస్థానాలుండేవి.
- ఆంగ్లేయులు ఈ సంస్థానాలకు భారతదేశం, పాకిస్తాన్‌లో విలీనమగు లేదా స్వతంత్రమయ్యే నిర్ణయం తీసుకోవడానికి స్వతంత్రమిచ్చింది.
- భారతదేశం 1947నాటి విలీన చట్టం ప్రకారం భారతదేశం కొన్ని సౌకర్యాలు మరియు హోదాలను ఇచ్చి భారతదేశంలో విలీనం కావడానికి ఆహ్వానించింది.
- జునాగడ్, హైదరాబాద్ మరియు కాశ్మీర్‌లు భారతదేశ కూటమిలో విలీనం కావడానికి నిరాకరించాయి.
- భారతదేశ హోంమంత్రి అయిన వల్లభాయ్ పటేల్ దేశీయ సంస్థానాల విలీనీకరణానికి నేతృత్వం వహించారు.
- జునాగడ్ దివాన్ కోరిక మరియు ప్రజల ఇష్టం ప్రకారం భారతదేశంలో విలీనమయింది.
- హైదరాబాద్ నిజామ్ ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా స్వతంత్రంగా ఉండటానికి నిర్ణయించి, క్రూర విధానం చేపట్టాడు.
- భారతీయ సైన్యం నిజామ్‌ను ఓడించి, 1948లో హైదరాబాద్‌ను విలీనం చేయడమైంది.
- జమ్ము–కాశ్మీర్‌లో పాకిస్తాన్ ఆక్రమణ చేసినప్పుడు హరిసింగ్ కోరిక ప్రకారం భారతీయ సైన్యం కార్యాచరణ జరిపి, 1949లో కాశ్మీర్‌ను భారతదేశంలో విలీనం చేయడమైనది.
- ఈ సందర్భాలన్నింటిలోనూ సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర అద్వితీయంగా ఉండేది.

చరిత్ర కార్డ్-1

# 20వ శతాబ్ధంలో రాజకీయ వ్యాప్తి

## అధ్యాయం - 10

**I. కింది వాటిలో సరైన జవాబును ఎన్నుకొని రాయండి :**

1. మొదటి ప్రపంచయుద్ధ చివరలో ఈ ఒప్పందం జరిగింది.

ఎ) వర్సైల్ ఒప్పందం బి) ప్యారిస్ ఒప్పందం

సి) జేనీవా ఒప్పందం డి) తాష్కెంట్ ఒప్పందం

జ. ఎ) వర్సైల్ ఒప్పందం

2. 1905లో జపాన్ ఈ దేశాన్ని ఓడించింది.

ఎ) అమెరికా బి) చైనా

సి) రష్యా డి) టిబెట్

జ. సి) రష్యా

3. కారల్ మార్క్స్ సమాజవాదపు ఆలోచనలను ప్రయోగాత్మకంగా అమల్లోకి తెచ్చినవారు.

ఎ) స్టాలిన్ బి) లెనిన్

సి) రూస్‌వెల్ట్ డి) గోర్బ చెవ్

జ. బి) లెనిన్

4. జర్మన్ల సమస్యలన్నింటికీ యూదులే కారణమని చెప్పినవారు.

ఎ) ముసోలిని బి) స్టాలిన్

సి) ట్రూమన్ డి) హిట్లర్

జ. డి) హిట్లర్

5. ఇది ముసోలిని స్థాపించిన పక్షం.

ఎ) నాజ పక్షం బి) జాతీయ సోషలిస్ట్ పక్షం

సి) జాతీయ ప్యాసిస్ట్ పక్షం డి) డెమోక్రటిక్ పక్షం

జ. సి) జాతీయ ప్యాసిస్ట్ పక్షం

6. శీతల సమరపు రెండు గుంపులు.

ఎ) అమెరికా మరియు ఇంగ్లాండు బి) ఫ్రాన్స్ మరియు ఇంగ్లాండు

సి) జర్మని మరియు ఇటలి డి) అమెరికా మరియు రష్యా

జ. డి) అమెరికా మరియు రష్యా

7. కింది ఏ ఒప్పందం రష్యా నేతృత్వంలో నిర్మాణమయింది.

ఎ) వార్సా బి) న్యాటో సి) సియాటొ డి) సెంటొ

జ. ఎ) వార్సా

8. శీతల సమరం తరువాత ఈ దేశం ఏకైక బలమైన దేశమయింది ?

ఎ) రష్యా బి) ఇంగ్లాండు సి) అమెరికా డి) జర్మని

జ. సి) అమెరికా

**II. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబివ్వండి.**

1. 'యుద్ధ బాంధవ్యత్రయం' మైత్రి కూటమి నిర్మితమైన దేశాలు ఏవి?

జ. బ్రిటన్, ఫ్రాన్స్ మరియు రష్యా.

2. 'యుద్ధ సౌహార్ద్రత్రయం' మైత్రి కూటమి నిర్మితమైన దేశాలు ఏవి?

జ. జర్మని, ఆస్ట్రేలియా, హంగేరి మరియు ఇటలీ.

3. 'మొదటి ప్రపంచ యుద్ధం' అవధిని తెల్పండి.

జ. క్రీ.శ 1914 నుండి 1918.

4. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణమేమి?

జ. 28.07.1914న ఆస్ట్రేలియా రాజకుమారుడు ఆర్క్‌డ్యూక్ ఫర్డినాండ్ హత్య.

5. రష్యా విప్లవం జరిగిన సంవత్సరం తెల్పండి.

జ. క్రీ.శ.1917.

6. వర్సైల్ ఒప్పందం జరిగిన సంవత్సరం తెల్పండి.

జ. క్రీ.శ.1919.

7. 19వ శతాబ్దంలో రష్యాను ఏ వంశ పు రాజులు పరిపాలించేవారు?

జ. ఝార్ వంశపు రాజులు.

8. ప్రపంచ మొదటి గగన యాత్రికుడు ఎవరు?

జ. రష్యాకు చెందిన యూరి గగారిన్.

9. రష్యాకు చెందిన అక్టోబర్ విప్లవానికి ఎవరు నేతృత్వం వహించారు?

జ. బోల్శవిక్.

10. భారతదేశం పంచవార్షిక ప్రణాళికలను ఏ దేశాన్ని చూసి అనుసరించింది?

జ. రష్యా.

11. హిట్లర్ ధరించిన బిరుదు ఏది?

జ. ఫ్యూరర్

12. హిట్లర్ స్థాపించిన పక్షం ఏది?

జ. నాజి పక్షం.

13. హిట్లర్ స్థాపించిన దళం ఏది?

జ. బూడిద చొక్కా దళం.

14. ప్రజల ద్వేషాన్ని ప్రసారం చేయడానికి హిట్లర్ ఏ మంత్రిని నియమించాడు?

జ. గోబెల్స్.

15. ముసోలిని ఏ పక్షం స్థాపించాడు?
జ. జాతీయ ప్యాసిస్ట్ పక్షం.
16. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో పుట్టుకొచ్చిన రెండు గుంపులు ఏవి?
జ. 01-09-1939న జర్మని పోలెండ్ మీద దాడి చేయడం.
17. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో పుట్టుకొచ్చిన రెండు గుంపులు ఏవి?
జ. శత్రు గుంపు (AXIS) మరియు మిత్ర గుంపు (Alies).
18. చైనాలో ధీర్ఘపయనం ఎవరి నేతృత్వంలో జరిగింది?
జ. మావోత్సె తుంగ్.
19. అమెరికా రెండవ ప్రపంచ యుద్ధంలో ప్రవేశించడానికి కారణమేమి?
జ. అమెరికాకు చెందిన పర్ల్ హార్బర్‌పైన జపాన్ దాడి చేసినందువలన.
20. శీతల సమరం అనగానేమి.
జ. అమెరికా మరియు రష్యా గుంపుల మధ్య అఘోషిత సమరం.
21. హోలోకాస్ట్ అనగానేమి?
జ. హిట్లర్ జరిపిన సాముహిక హత్యలు.

**III. కింది ప్రశ్నలకు మూడు/నాలుగు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. హిట్లర్‌యొక్క నాజీవాదపు సారాంశమేమి?
జ.
- ఆర్య జర్మన్ కులాలవారు ప్రపంచంలోనే శ్రేష్టులు.
- ఆర్యులు మాత్రమే ప్రపంచాన్ని పరిపాలించడానికి యోగ్యులు.
- మిగిలిన కులాలవారు వినడానికి మాత్రమే యోగ్యులు.
- జర్మనుల సమస్యలిన్నింటికి యెహోదులు, కమ్యూనిస్టులు, క్యాథోలిక్కులు,సోషలిస్టులు కారణం.

2. ప్యాసిస్ట్ వాదపు లక్షణాలను తెల్పండి.
జ.
- ఉగ్ర జాతీయవాదం విదేశీ శక్తుల నాశనం.
- హింసయొక్క వైభవీకరణం కులాలవారి శ్రేష్టత.
- సామ్రాజవాదవు విస్తరణ నరమేధాలకు మద్ధతు.

3. రెండవ ప్రపంచ యుద్ధ పరిణామాలు ఏవి?
జ.
- చాలా ఎక్కువ మరణాలు
- ప్రపంచ సంస్థ నిర్మాణం
- ఆసియా మరియు ఆఫ్రికా వర్తక స్థావరాలు స్వాతంత్ర్యం పొందడానికి కారణమయింది.
- యూరోపియన్ దేశాలు తమవర్తక స్థావరాలను పోగొట్టుకున్నాయి.

4. చైనా విప్లవవు పరిణామాలు ఏవి?
జ.
- సాముహిక వ్యవసాయ పద్ధతి అమల్లోకి వచ్చింది.
- అందరికీ ఉచిత విద్య మరియు ఆరోగ్యం.
- విజ్ఞానం మరియు సాంకేతిక జ్ఞానానికి ప్రాధాన్యత.
- ముందుచూపుగల గొప్ప ప్రణాళిక అమలు.
- ప్రైవేట్ ఆస్తి సమాజవు ఆస్తి అయింది.

చరిత్ర కార్డ్–2

# 20వ శతాబ్ధంలో రాజకీయ వ్యాప్తి

## అధ్యాయం – 10

**I. కింది వాటిలో సరైన జవాబును ఎన్నుకొని రాయండి :**

1. రష్యాలో 1917 నాటి ఫిబ్రవరి విప్లవానికి నేతృత్వం వహించిన పక్షం.

ఎ) బోల్శె విక్ బి) మెన్షెవిక్

సి) సామాజిక ప్రజావాది డి) సంవైధానిక ప్రజావాది.

జ. ఎ) బోల్శె విక్

2. రష్యాలో 1917నాటి అక్టోబర్ విప్లవానికి నేతృత్వం ఈ పక్షం వహించింది.

ఎ) సామాజిక సమాజవాది పక్షం బి) బోల్శెవిక్ పక్షం

సి) మెన్షెవిక్ పక్షం డి) రాజ్యాంగ ప్రజాపక్షం

జ. సి) మెన్షెవిక్ పక్షం

3. నాజీవాదం హిట్లర్‌ది అయితే, ప్యాసిస్ట్ వాదం

ఎ) కౌంట్ కవూర్ బి) గ్యారి బాల్డి

సి) ముసోలిని డి) విక్టర్ ఇమ్యాన్యుయల్

జ. సి) ముసోలిని

4. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నిర్మాణమైన నలుపు గుంపులోగల దేశాలనగా.

ఎ) జర్మని, ఇటలి, జపాన్ బి) జర్మని, ఇటలి, రష్యా

సి) ఇటలి, ఇంగ్లాండ్, రష్యా డి) బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా

జ. ఎ) జర్మని, ఇటలి, జపాన్

5. రెండవ ప్రపంచ యుద్ధ సందర్భంలో నిర్మాణమైన మిత్ర కూటమిలో చేరిన దేశాలు.

ఎ) జర్మని, ఇటలి, జపాన్ బి) బ్రిటన్, ఇటలి, జపాన్

సి) బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్ డి) బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా

జ. డి) బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా

**II. కింది ప్రశ్నలకు మూడు/నాలుగు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. వర్సైల్ ఒప్పందపు పరిణామాలను తెల్పండి?

జ. • ఆస్ట్రో–హంగేరి మరియు ఆటోమన్ సామ్రాజ్యం ఉనికి కోల్పోయింది.

- జర్మని తన అధిక ప్రదేశాన్ని కోల్పోయింది.
- చాలా చిన్న స్వతంత్ర దేశాలు నిర్మాణమయ్యాయి.
- దేశ సంఘం పుట్టింది.
- ఓడిన దేశాలలో ఉగ్రవాదం పెరిగింది.
- హిట్లర్‌లాంటి సర్వాధికారుల పెరుగుదల అయింది. (ఏవైనా 4 అంశాలు)

2. రష్యాలోని ఝార్ స్థావరాన్ని జాతీయ జైలు అని పిలువబడుతుంది, ఎందుకు?

జ.
- ఝార్ రాజులు రైతులను, పేదలను, జమీన్దారులను మరియు కూలీలను శోషించేవారు.
- పెట్టుబడిదారులను, కార్మికులను మరియు ఇతరులను శోషించేవారు.
- ఝార్ రాజుల పరిపాలన వలన ప్రజలు విసుగు చెందారు.

3. రష్యా విప్లవంలో లెనిన్ పాత్ర ఏమి?

జ.
- రైతులు మరియు కార్మికులకు విప్లవ మార్గదర్శనం చేశారు.
- సంపాదించేవర్గం విప్లవంలో పాల్గొనునట్లు ప్రేరేపించాడు.
- ప్రజలకు శాంతి, ఆహారం, భూమి అనూ ప్రజలపరమైన ప్రకటన చేశాడు.
- నవంబర్ 7న రష్యాను సమాజవాద గణతంత్ర దేశంగా ప్రకటించాడు.

4. రష్యా అభివృద్ధిలో లెనిన్ ముఖ్య పాత్ర ఎలా వహించాడు?

జ.
- రష్యన్లకు ఉచిత విద్య, క్రీడలు, ఆరోగ్యం, వసతి ఇచ్చెడి పద్ధతిని అమలు చేశాడు.
- కారల్ మార్క్స్ సమాజవాదపు ఆలోచనలను మొదట అమల్లోకి తెచ్చాడు.

5. రష్యా అభివృద్ధికి జోసెఫ్ స్టాలిన్ సేవలేవి? లేదా రష్యాలో స్టాలిన్ తెచ్చిన సంస్కరణ లేవి?

జ.
- పంచవార్షిక ప్రణాళికలను అమల్లోకి తెచ్చాడు.
- రష్యా అభివృద్ధి మార్గాన్ని మార్చాడు.
- అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధి చేశాడు.
- ప్రపంచపు మొదటి మానవ సహిత ఉపగ్రహాన్ని ప్రయోగించడమైనది.

6. 1929లో అమెరికా ఆర్థిక సమస్యల యొక్క పరిణామాలేవి?

జ.
- పారిశ్రామిక మరియు వ్యవసాయ క్షేత్రాలలో ఉత్పత్తి తగ్గిపోయింది.
- గనుల పరిశ్రమ, పడవల తయారీ, ఆటోమొబైల్ మరియు గృహోపయోగ వస్తువుల ఉత్పాదనలో వెనుక బడిపోయింది.
- రాజకీయ మార్పులకు సాక్షి అయింది.

చరిత్ర కార్డ్–2

# 20వ శతాబ్ధంలో రాజకీయ వ్యాప్తి

## అధ్యాయం - 10

**I. కింది ప్రశ్నలకు ఐదారు వాక్యాలలో జవాబులివ్వండి.**

1. నాజి సిద్ధాంతం జర్మనీ నాశనానికి కారణం నిర్వచించండి.

జ.
- నాజి సిద్ధాంతం ప్రకారం జర్మన్లు శ్రేష్టులు.
- ప్రపంచాన్ని పరిపాలించడానికి జర్మన్లు మాత్రమే శ్రేష్ఠులు.
- వేరే ప్రజలను హీనంగా చూశారు.
- హిట్లర్ యొక్క సామూహిక నరమేధాలు ప్రఖ్యాతి పొందాయి.
- ఈ సిద్ధాంతం వలన 2వ ప్రపంచ యుద్ధం జరిగింది.
- 2వ ప్రపంచ యుద్ధంలో జర్మని సర్వనాశనం అయింది.

2. శీతల సమరం ప్రపంచంలో యుద్ధ వాతావరణాన్ని సృష్టించింది. ఈ వ్యాఖ్యానాన్ని నిర్వచించండి?

జ.
- రెండు గుంపుల మధ్య శస్త్రాస్త్ర పైపోటి తీవ్రమైంది.
- ప్రపంచమంతటా శస్త్రాస్త్రాల అమ్మకం వ్యాపించింది.
- మిలిటరి మైత్రి కూటములు నిర్మాణమయ్యాయి.
- యుద్ధాస్త్రాల కర్మాగారాలు వృద్ధిచెందాయి.
- గూఢచర్యం స్థాపించబడింది.
- వ్యోమ సమరంలాంటి విజ్ఞాన సాంకేతిక జ్ఞానాల పైపోటి.
- చాలా దేశాల మధ్య యుద్ధాలు సంభవించాయి.

రాజనీతి శాస్త్రం : అధ్యాయం –1

# భారత దేశ సమస్యలు – వాటి మార్గోపాయాలు

## I. కింది వాటిలో సరైన జవాబును ఎన్నుకొని రాయండి :

1. భారతదేశంలో భాషా ప్రాతిపదికిన ప్రాంతాలు విభజించబడిన సంవత్సరం.

ఎ) 1965 బి) 1956 సి) 1953 డి) 1950

జ. బి) 1956

2. దేశమంతటా విద్యా హక్కు చట్టం అమల్లోకి వచ్చిన సంవత్సరం.

ఎ) 2009 బి) 1986 సి) 1961 డి) 2010

జ. ఎ) 2009

3. భారత ప్రభుత్వం జాతీయ సాక్షరతా మిషన్ స్థాపించిన సంవత్సరం.

ఎ) 2001 బి) 2011 సి) 1988 డి) 2002

జ. సి) 1988

4. విద్యాహక్కును ప్రాథమిక హక్కుగా పరిగణించిన రాజ్యాంగ విధి.

ఎ) 42వ బి) 21వ సి) 41వ డి) 93వ

జ. బి) 21వ

5. భారత ప్రభుత్వం 1988లో జాతీయ సాక్షరతా మిషన్ స్థాపించిన ఉద్దేశం.

జ. ఎ) నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడానికి

బి) మహిళలను అక్షరాస్యులుగా చేయడానికి

సి) మహిళలలో చైతన్యం కల్గించడానికి

డి) పై వాటిలో ఏదియూ కాదు

జ. ఎ) నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడానికి

6. కర్నాటక ప్రభుత్వం స్త్రీశక్తి అను కార్యక్రమం అమల్లోకి తెచ్చిన ఉద్దేశం.

జ. ఎ) అవినీతి నిర్మూలనకు బి) గ్రామీణ మహిళం వికాసం కొరకు

సి) నగర ప్రదేశాల మహిళల వికాసం కొరకు డి) నగరాలు మరియు గ్రామీణ మహిళల వికాసం కొరకు

జ. బి) గ్రామీణ మహిళం వికాసం కొరకు



Sys 1 Kavitha/F:/Manjula Minority/10th Telugu S.S (Politia l Sc ene ) 1st Proof: 25-02-2015 / 11 :00 AM

7. 2001నుండి దేశమంతటా అనుండి 14 సంవత్సరాల పిల్లలకు విద్యావ్యవస్థకొరకు అమల్లోకి తెచ్చిన కార్యక్రమం.

ఎ) కూలి కొరకు ధాన్యం (కూలిగాగి కాళు) యోజన

బి) జాతీయ మాధ్యామిక విద్య

సి) సర్వ శిక్షణ అభియాన

డి) సాక్షర భారత కార్యక్రమం

జ. సి) సర్వశిక్షణ అభియాన.

8. 2011 జనాభాలెక్కల ప్రకారం భారతదేశ మొత్తం జనాభా.

ఎ) 84 కోట్లు    బి) 102.7 కోట్లు    సి) 121 కోట్లు    డి) 50 కోట్లు

జ. సి) 121 కోట్లు

9. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ అక్షరాస్యతా ప్రమాణం.

ఎ) 12 శాతం    బి) 26 శాతం    సి) 74 శాతం    డి) 66 శాతం.

జ. సి) 74 శాతం

10. ప్రాంతీయవాదం కింది దేనికి ఆటంకం కల్గిస్తుంది.

